## నేడు ఢిల్లీకి హోంమంత్రి, సీఎస్

హైదరాబాద్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రత, అభివృద్ధి చర్యలను సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సోమవారం సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ, సీఎస్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి హాజరవనున్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో జరిగే ఈ సమావేశంలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు చెందిన సీఎంలు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం లభించినప్పటికీ వ్యక్తిగత కారణాల వల్ల ఆయన వెళ్లడం లేదని తెలిసింది. కాగా, 10 రాష్ట్రాల్లోని 75 జిల్లాలను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా కేంద్రం గుర్తించింది. ఆయా జిల్లాల్లో రహదారులు, రైల్వే లైన్లను నిర్మించాలని భావిస్తోంది. 3,465 టెలికాం టవర్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

### ● 'హెల్త్' వీసీని తొలగించాలి: కృష్ణయ్య

రాంనగర్/హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీల అడ్మిషన్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయలేదని, దానికి కారణమైన హెల్త్ వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కరుణాకర్‌రెడ్డిని తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బీసీ భవన్‌లో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ అధ్యక్షతన 14 బీసీ సంఘాల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రిజర్వేషన్ల అమలులో నిబంధనలు పాటించకపోవడం వల్ల 262 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు సీట్లు కోల్పోయారన్నారు. ఈ అంశంపై న్యాయపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కృష్ణయ్య కోరారు.

### ● 'ఐఎన్‌సీ'లో హెల్త్ వర్సిటీకి దక్కని చోటు!

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్(ఐఎన్‌సీ) విడుదల చేసిన రాజపత్రంలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీకి చోటు దక్కలేదు. కొత్త రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాళోజీ వర్సిటీ.. ఐఎన్‌సీ గుర్తింపునకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. అందులో ఏయే కోర్సులు ఉంటాయో స్పష్టంగా పేర్కొనాలి. దరఖాస్తును పరిశీలించిన తర్వాత.. ఐఎన్‌సీ సదరు విశ్వవిద్యాలయం పేరును రాజపత్రంలో ముద్రిస్తుంది. నాలుగు రోజుల క్రితమే ఐఎన్‌సీ రాజపత్రం విడుదల కాగా.. అందులో కాళోజీ వర్సిటీ పేరు లేదు. వర్సిటీ ఏర్పాటై నాలుగేళ్లు అవుతున్నా.. ఐఎన్‌సీ గుర్తింపు దక్కకపోవడం వెనక అధికారుల నిర్లక్ష్యం ఉందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వర్సిటీ అధికారులను వివరణ కోరగా.. "ఇప్పటికే మూడుసార్లు ఐఎన్‌సీకి లేఖలు రాశాం. రెండు రోజుల్లో మరో లేఖ రాస్తాం. ఇప్పటికిప్పుడు గుర్తింపు రాకున్నా.. నర్సింగ్ విద్యార్థులకు నష్టమేం లేదు" అని తెలిపారు. కాగా.. ఐఎన్‌సీ గుర్తింపు ఉన్న వర్సిటీలు నర్సింగ్ విద్యార్థులకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేస్తాయి. నర్సింగ్ రిక్రూట్‌మెంట్లలో ఈ సంఖ్యను తప్పనిసరి చేయాలని కేంద్రం యోచిస్తుండటమే విద్యార్థుల ఆందోళనకు కారణం.

# సర్వే.. మాయ!

## నిజాంపేటలో దర్జాగా కబ్జా.. గుప్పిట్లో ఏకంగా 4,250 గజాలు

- నకిలీ రికార్డుల సృష్టి.. అక్రమ నిర్మాణం
- స్థలం ఎవరి అధీనంలో ఉంటే వారికే తమ రక్షణ అంటున్న పోలీసులు



బాచుపల్లి మండలం నిజాంపేటలోని సర్వే నంబరు 240లో నిర్మాణ పనులు

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఖాళీ స్థలం కనిపించిందా! అయితే, దాని పక్కనున్న స్థలంపై తొలుత హక్కు సంపాదించు! దాన్ని అడ్డు పెట్టుకుని పక్క స్థలాన్ని ఆక్రమించు! అధికారులను ముందే గుప్పిట్లో పెట్టుకో! సివిల్ వివాదంగా మార్చేయ్! హైదరాబాద్ నగరంలో జరుగుతున్న నయా దందా ఇది! రాజధాని నడిబొడ్డున ఉన్న అమీర్‌పేటలో ఒక సర్వే నంబరు చూపి మరో సర్వే నంబరులో అక్రమ నిర్మాణం కట్టినా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోలేదు! ఇప్పుడు ఇటువంటిదే మరో భారీ అక్రమం బాచుపల్లి మండలం నిజాంపేటలో వెలుగులోకి వచ్చింది. పక్కనున్న సర్వే నంబరు పేరు చెప్పి తమ స్థలంలో దౌర్జన్యంగా అక్రమ నిర్మాణం చేస్తున్నారు మహాప్రభో అంటూ స్థల యజమాని పోలీసులు, రెవెన్యూ అధికారులకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు. పైగా, ప్రస్తుతం స్థలం ఎవరి అధీనంలో ఉంటే వారికే తమ రక్షణ అని, ఏదైనా ఉంటే న్యాయస్థానానికి వెళ్లాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. దాంతో, ఆక్రమణదారులకు అడ్డు లేకుండాపోయింది. మోపర్తి శేషారావు తన భార్య భవానీ దేవి మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న మోపర్తి బిల్డర్స్ పేరిట 2005లో నిజాంపేటలో 4,250 చదరపు గజాలను కొన్నారు. సర్వే నంబర్లు 223, 227, 240లలో ఈ స్థలం ఉంది. ఇందులో 240 సర్వే నంబర్లో మోపర్తి బిల్డర్స్‌కు ఉన్నది 220 గజాలు. అప్పటి నుంచీ నిర్మాణం చేపట్టకపోవడంతో స్థలం ఖాళీగా ఉంది. ఈలోపు చుట్టూ ఇళ్లు రావడంతో స్థలం విలువ భారీగా పెరిగింది. ఇప్పుడు కోట్లు విలువ చేసే ఈ స్థలంపై కొందరి కన్ను పడింది. పక్కనున్న సర్వే నంబరు (240)లో 4,250 చదరపు గజాల స్థలం తమకు ఉందని వారు రికార్డులు సృష్టించారు. 2016లో తొలుత ఒకరి పేరుపై దానిని రిజిస్ట్రేషన్ చేయించారు. ఆయన నుంచి మరొకరు కొన్నారు. వారి నుంచి ఒక నిర్మాణ సంస్థ చేతిలోకి వెళ్లింది. ఇలా చేతులు మారిన తర్వాత.. భవన నిర్మాణ అనుమతి ఉందో లేదో తెలియదు గానీ అక్కడ పనులు మొదలు పెట్టారు. దాంతో, తమ స్థలంలో అక్రమ నిర్మాణం జరుగుతున్న విషయాన్ని శేషారావు మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశంతో రెవెన్యూ అధికారులు సర్వే చేయించారు. సర్వే నంబరు 222/పిలో 0.01 గుంటలు, సర్వే నంబరు 223/పిలో 0.26 గుంటలు, సర్వే నంబరు 240/పిలో 0.05 గుంటలు ఉన్నట్లు సర్వేయరు తేల్చారు. ఈ సర్వే ప్రకారం.. 240 సర్వే నంబరులో 605 గజాల స్థలమే ఉంది. ఇందులో 220 చదరపు గజాలను శేషారావు 2005లోనే కొనుగోలు చేశారు. అయినా తమకు 4,250 చదరపు గజాల స్థలం సర్వే నంబరు 240లోనే ఉందని ఆక్రమణదారులు చెబుతున్నారు. ఆ పేరిటే ఇక్కడ పెద్ద భవన నిర్మాణం చేపట్టారని శేషారావు పోలీస్ కమిషనర్‌కు మొర పెట్టుకున్నారు. నకిలీ పత్రాలు సృష్టించడమే కాకుండా తమను భయపెడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో, బాచుపల్లి పోలీసులు రంగంలోకి దిగారు. విచారణ ప్రారంభించారు. విచారణకు కె.శ్రీనివాసరావు, పి.మురళీకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చారని శేషారావు తెలిపారు. తమ స్థలాన్ని ఆక్రమణదారులు కబ్జా చేశారని చెప్పామని, కానీ, ప్రస్తుతం అది ఎవరి అధీనంలో ఉంటే వారికే తమ రక్షణ అని పోలీసులు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, అది తమ స్థలమేనని, మురళీకృష్ణ నుంచి తాను కొనుగోలు చేశానని కె.శ్రీనివాసరావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ చెప్పారు. సర్వే నంబరు 240లో 605 చదరపు గజాలు (0.05 గుంటలు) మాత్రమే ఉందని సర్వేయర్ నిర్ధారించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. 4,250 చదరపు గజాలు ఉన్నట్లు సర్వేయర్ తమకూ సర్వే నివేదిక ఇచ్చారని తెలిపారు. ఈ విషయం నిజమా కాదా అన్నది రెవెన్యూ అధికారులు తేల్చాల్సి ఉంది.

# 'భౌ'బోయ్!

- రాష్ట్రంలో పెరుగుతున్న కుక్క కాట్లు
- గత 4 నెలల్లో 75వేల మంది బాధితులు
- అందుబాటులో లేని యాంటీ రేబిస్ మందు



హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా వీధి కుక్కలు విజృంభిస్తున్నాయి. వీధుల్లో, రోడ్లపైన పాదచారులు, ద్విచక్ర వాహనదారులపైకి ఎగబడి కరుస్తున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులైతే బయట తిరగాలంటేనే హడలిపోతున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్నిచోట్లా కుక్కల బెడద బాగా పెరిగిపోతోంది. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు నెలల్లో కుక్కకాటుకు 74,836 వేల మంది గురైనట్లు వైద్య ఆరోగ్యశాఖ లెక్కలే చెబుతున్నాయి. వీరిలో ఒక్క నల్లగొండ జిల్లాలోనే 46,297 మంది ఉన్నారు. వీరిలో చిన్నారులే అధికంగా ఉన్నారు. రేబిస్ వ్యాధి మరణాలు చోటు చేసుకుంటున్నా రికార్డుల్లోకి ఎక్కడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల వీధి కుక్కలున్నట్లు అంచనా. వీటి కారణంగా రోజుకు వందల్లో జనం గాయపడుతున్నారు. యాంటీ రేబిస్ టీకాను వేయించుకునేందుకు వెళితే ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవి అందుబాటులో ఉండటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్ని పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల ఓ సమీక్ష సందర్భంగా క్షేత్రస్థాయిలో అన్ని సర్కారు ఆస్పత్రుల్లో కుక్క, పాము కాటుకు విరుగుడు మందును అందుబాటులో ఉంచాలని మంత్రి ఈటల ఆదేశించారు. అయినా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదు. ఆ మందులను సరఫరా చేసే పరిస్థితే లేదు.

### హైదరాబాద్‌లో హడల్

రాజధాని హైదరాబాద్‌లోనైతే రోడ్లపై, వీధుల్లోనూ కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. కార్యాలయాల్లో పనిచేసి.. ఎప్పుడో అర్ధరాత్రికి ఇళ్లకు వెళ్లే ఉద్యోగుల ఇబ్బందులైతే అన్నీ ఇన్నీ కావు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం హైదరాబాద్‌లో మే నుంచి ఆగస్టు వరకు అంటే నాలుగు నెలల్లో 2,677 మంది కుక్కకాటుకు గురయ్యారు. కుక్కకాటు బాధితుల్లో నల్లగొండ తర్వాత స్థానం హైదరాబాద్‌దే. 12 జిల్లాల్లో 1000కి పైగా కేసులు నమోదయ్యాయి. మిగతా జిల్లాల్లో సగటున 500-600 కేసులు నమోదయ్యాయి.


నం. Z-28016/131/2017-PMSSY-III/PMSSY-IV

**భారత ప్రభుత్వం**

**ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ**

**ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ**

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) బిల్డింగ్, న్యూఢిల్లీ-110001**

డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీపై **నాగపూర్, జమ్ము, కశ్మీర్, మధురై, రాజ్‌కోట్ & బీబీనగర్** వద్ద ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ **(AIIMS)**లో దిగువ ఉద్యోగం (ఒక్కోదానిలో ఒక్కొక్కటి) భర్తీ చేయుటకు ప్రకటన.

| క్ర. సం. | ఉద్యోగం పేరు (ఒక్కో AIIMSలో ఒక ఉద్యోగం | బేసిక్ పే (7వ CPC ప్రకారం) | ఉద్యోగాలు భర్తీ చేయనున్న AIIMS (ఒక్కో AIIMSకు ఒక ఉద్యోగం) |
|---|---|---|---|
| 1 | డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) | లెవల్-13: రూ. 123100-215900 | 1. AIIMS నాగపూర్ (మహారాష్ట్ర)<br>2. AIIMS జమ్ము (జమ్ము & కశ్మీర్)<br>3. AIIMS కశ్మీర్ (జమ్ము & కశ్మీర్)<br>4. AIIMS మధురై (తమిళనాడు)<br>5. AIIMS రాజ్‌కోట్ (గుజరాత్)<br>6. AIIMS బీబీనగర్ (తెలంగాణ) |

డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీపై AIIMS నాగపూర్ (మహారాష్ట్ర), AIIMS జమ్ము (జమ్ము & కశ్మీర్), AIIMS కశ్మీర్ (జమ్ము & కశ్మీర్), AIIMS మధురై (తమిళనాడు), AIIMS రాజ్‌కోట్ (గుజరాత్), AIIMS బీబీనగర్ (తెలంగాణ) వద్ద పైన తెలిపిన ఉద్యోగాలు భర్తీ చేయుటకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ (PMSSY డివిజన్) మంత్రిత్వశాఖ కోరుతోంది.

సవివర ప్రకటన ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రచురించబడును. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేదీ: ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేది నుండి 45 రోజులు ఉంటుంది.

సం/- **(శంభుకుమార్)**
భారత ప్రభుత్వానికి అండర్ సెక్రటరీ (PMSSY)
టెలిఫోన్ : 011-23736977

DAVP 17101/11/0010/1920


## ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: మైనారిటీ ఉద్యోగులు

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల న్యాయపరమైన, చట్టబద్ధమైన సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడింది. ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే పీఆర్సీ అమలులో జాప్యం చేస్తోందని ఆదివారమిక్కడ గులాంఖాజా గజియొద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు ఆరోపించారు. ప్రభుత్వం పట్ల మెతక వైఖరి అవలంబిస్తున్న ఉద్యోగుల జేఏసీ పదవీ విరమణ వయసును 61 ఏళ్లకు పెంచేలా ఒత్తిడి తేవడంలో విఫలమైందన్నారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు త్వరలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు.

### ● పేదలకు మెరుగైన వైద్యం అందించాలి: పీవైఎల్

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పేదలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) అధ్యక్షుడు జి.సక్రు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ డిమాండ్ చేశారు. ఆదివారమిక్కడ నిర్వహించిన సంఘం కమిటీ సమావేశంలో ప్రదీప్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధుల విజృంభణతో వేల మంది నిరుపేదలు ఆస్పత్రులపాలై అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మందుల కోసం రూ.142 కోట్లు కేటాయించి, రూ.70 కోట్లే విడుదల చేశారని ఆరోపించారు.

### ● 'డబుల్' నిర్లక్ష్యంపై నేడు టీడీపీ మహాధర్నా

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామన్న హామీ అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ సోమవారం మహాధర్నా చేపట్టనుంది. చలో ఇందిరా పార్కు నినాదంతో ఉదయం 10 గంటలకు ఈ ఆందోళనను ప్రారంభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాల్సి ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని టీఆర్ఎస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని టీడీపీ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ ఆరోపించారు. ప్రతి ఎన్నికల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరిట ఓట్లు దండుకుంటున్న టీఆర్ఎస్.. గడచిన ఆరేళ్లలో 9,500 ఇళ్లు మాత్రమే కట్టించిందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి విమర్శించారు. ఈ లెక్కన 22 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇవ్వడానికి దశాబ్దాలు పడుతుందని ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు.

### ● పంటల లెక్క.. ఉపగ్రహ చిత్రాలతో పక్కా!

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఉపగ్రహ చిత్రాలతో పంటల లెక్క తేల్చాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. పంటల అంచనా, జిల్లా స్థాయిలో పంట విస్తీర్ణం వివరాలు, పంటల పరిస్థితి, దిగుబడి అంచనాకు ఉపగ్రహ చిత్రాలను ఉపయోగించుకోవాలని తెలంగాణ వ్యవసాయ శాఖకు సూచించింది. జియో- ఇన్ఫర్మాటిక్స్ వ్యవస్థను ఉపయోగించి.. పప్పుధాన్యాలు, ఉద్యాన పంటలు పెరిగే అవకాశం ఉన్న ప్రాంతాన్ని అంచనా వేయాలని పేర్కొంది. కరువు అంచనాకూ ఉపగ్రహ డేటాను ఉపయోగించాలని కోరింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) కింద రైతులు పంట నష్టపరిహారం పొందడానికి అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో దీనికి సంబంధించిన పనులను పైలట్ ప్రాజెక్టులో భాగంగా 8 ఏజెన్సీలకు అప్పగించారు. కాగా.. పీఎంఎఫ్‌బీవై అమలులో పారదర్శకతకు పెద్దపీట వేసేందుకు కేంద్రం అనేక సవరణలు చేసింది. గత రబీ సీజన్ నుంచి క్లెయిమ్‌ల చెల్లింపు కోసం నిర్దేశించిన గడువు తేదీకి 10 రోజులకు మించి సెటిల్మెంట్ చేయకపోతే బీమా కంపెనీ రైతులకు ఏడాదికి 12% వడ్డీ చెల్లించాలని పేర్కొంది. సంబంధిత రాష్ట్రప్రభుత్వాలకూ క్లెయిమ్ నిర్ణీత గడువు దాటి మూడు నెలలు గడిస్తే.. 12% జరిమానా విధించాలని నిర్ణయించింది.

### ● రోడ్డు భద్రతపై నేడు సదస్సు

ఖైరతాబాద్/హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ రాష్ట్ర శాఖ, తెలంగాణ రోడ్లు భవనాల శాఖ సంయుక్తంగా రోడ్డు భద్రతపై సోమవారం సదస్సు నిర్వహించనున్నాయి. 'రోడ్ సేఫ్టీ అండ్ ఆడిట్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ట్రాఫిక్ సేఫ్టీ' అనే అంశంపై విశ్వేశ్వరయ్య భవన్‌లో ఈ సదస్సు జరగనుంది. సదస్సు వివరాలను ఇంజనీర్స్ రాష్ట్ర శాఖ చైర్మన్ డాక్టర్ రామేశ్వరరావు వెల్లడించారు. ఏటా రోడ్డు ప్రమాదాల కారణంగా దేశవ్యాప్తంగా 15 వేల మంది మరణిస్తున్నారని, రోడ్డు భద్రతపై అవగాహన లేకపోవడం, రోడ్లు సరిగ్గా లేకపోవడమే ప్రమాదాలకు కారణమని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో రోడ్ల ప్రస్తుత జనాభాకు తగ్గట్లుగా ఎలా ఉండాలనే విషయమై సదస్సులో చర్చిస్తామని పేర్కొన్నారు. సదస్సును రాష్ట్ర రవాణా, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.


YES BANK

**రిజిస్టర్డు మరియు కార్పొరేట్ కార్యాలయం:**
యస్ బ్యాంక్ టవర్, ఐఎఫ్‌సి 2, 15వ అంతస్తు, సేనాపతి బాపట్ మార్గ్, ఎల్ఫిన్‌స్టోన్ (వెస్ట్), ముంబయి-400 013, ఇండియా. **వెబ్‌సైట్:** www.yesbank.in
**టెలిఫోన్:** +91 (22) 3366 9000, **ఫ్యాక్స్:** +91 (22) 2421 4500
**ఈమెయిల్:** harihar.mohanty@yesbank.in/sai.varuns@yesbank.in **సిఐఎన్:** L65190MH2003PLC143249

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002లోని నిబంధన 6తో కలిపి చదవవలసిన సెక్యూరిటి ఇంటరెస్ట్ (సర్ఫాసీ) చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఈ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు గ్యారంటారుకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, యస్ బ్యాంక్ లిమిటెడ్‌కి (''సెక్యూర్‌డ్ క్రెడిటార్'') చార్జ్ చేసిన ఈ కింద వివరించిన స్థిరాస్తులను, సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002లోని నిబంధన 4తో కలిపి చదవవలసిన సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సెక్యూర్‌డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి మే 27 నుంచి మే 29, 2019 వరకు స్వాధీనం చేసుకున్నవి, ''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అదే'' మరియు ''నో రికోర్స్'' ప్రాతిపదికన జులై 31, 2019 నాటికి స్మిత్ సిలిండర్స్ (''రుణగ్రహీత మరియు హైపొథికేటర్''), శ్రీ విజయ్ కుమార్ సంఘ్వీ (''**గ్యారంటార్ నం. 1**), శ్రీ. రమేష్‌చంద్ర సంఘ్వీ (''**గ్యారంటార్ నం. 2**''), శ్రీ పి.ఎన్. రాంబాబు (''**గ్యారంటార్ నం. 3**'') మరియు మిస్ పి. సుష్మిత (''**గ్యారంటార్ నం. 4**'') నుంచి సెక్యూర్‌డ్ క్రెడిటార్‌కి బకాయివున్న **రూ. 1,00,00,036.16 (ఒక కోటి ముప్ఫై ఆరు రూపాయల పదహారు పైసలు మాత్రమే)** మొత్తాన్ని ఆగస్టు 1, 2019 నుంచి అయ్యే తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో కలిపి రికవర్ చేసేందుకు ఈ-వేలం ద్వారా 27 సెప్టెంబరు, 2019న విక్రయించడం జరుగుతుంది. ఆస్తుల వర్ణన, రిజర్వు ధర (దీని కంటే తక్కువ ధరకు ఆస్తులు విక్రయించబడవు) మరియు ధరావతు సొమ్ము డిపాజిట్ గురించిన వివరాలు ఈ కింద పేర్కొన్న పట్టికలో మరింత నిర్దిష్టంగా తెలియజేయబడ్డాయి:

| రుణగ్రహీత/హైపొథికేటర్/ గ్యారంటార్/డైరెక్టర్(ల) పేరు | స్థిరాస్తుల వర్ణన | రిజర్వు ధర (రూపాయల్లో) | ధరావతు సొమ్ము (రిజర్వు ధరలో 10%) | ఆస్తుల పరిశీలన | ఆన్‌లైన్ దరఖాస్తు/ఇఎండి/ కెవైసి డాక్యుమెంట్లు సమర్పించడానికి ఆఖరి తేదీ | బిడ్/ ఇఎండి మరియు ఇతర కెవైసి డాక్యుమెంట్లు సమర్పించవలసిన చిరునామా | ఈ-వేలం తేదీ, మరియు సమయం | బిడ్ మల్టిప్లైయర్ |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) స్మిత్ సిలిండర్స్ (''రుణగ్రహీత మరియు హైపొథికేటర్'')<br>(2) విజయ్ కుమార్ సంఘ్వీ (''పార్టనర్/గ్యారంటార్'')<br>(3) రమేష్‌చంద్ర సంఘ్వీ (''పార్టనర్/గ్యారంటార్'')<br>(4) సుష్మిత పొడుగు (''పార్టనర్/గ్యారంటార్'')<br>(5) నాగ రాంబాబు పొడుగు (''పార్టనర్/గ్యారంటార్'') | రుణగ్రహీతకు చెందిన ప్లాంట్ మరియు మెషినరీ ఉన్న చిరునామా ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్ (ప్లాంట్ మరియు మెషినరీ యొక్క సవివరమైన వర్ణన కోసం దయచేసి వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net కి లాగాన్ అవ్వండి). | రూ. 55,00,000 (యాభై అయిదు లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 5,50,000 (అయిదు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | సెప్టెంబరు 4, 2019 నుంచి సెప్టెంబరు 10, 2019 వరకు వారంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల లోపు. | సెప్టెంబరు 26, 2019 సాయంత్రం 5.00 గంటల లోపు | శ్రీ హరిహర్ మొహంతీ, (అధీకృత అధికారి) యస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, మయాంక్ టవర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-82. | సెప్టెంబరు 27, 2019న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. ఒకవేళ బిడ్స్‌ని ఆఖరి నిమిషంలో సమర్పిస్తే 5 నిమిషాల పాటు ఆటోమేటిక్‌గా పొడిగించబడుతుంది. | రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) |

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, దయచేసి వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net కి లాగాన్ అవ్వండి.

**ఈ-వేలం రూపంలో స్థిరాస్తుల విక్రయం యొక్కనియమ నిబంధనలు:**

- ఎ-801, వాల్ స్ట్రీట్ 2, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహమ్మదాబాద్380006; టోల్ ఫ్రీ నం.: 18001035342 చిరునామాలో కార్యాలయం గల వైబిఎల్ యొక్క ఆమోదించిన సర్వీసు ప్రొవైడర్, మెస్సర్స్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌చే వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net ద్వారా వేలం విక్రయం ఆన్‌లైన్ వేలం/బిడ్డింగ్ అవుతుంది. పేరు మరియు సంప్రదింపు సభ్యులు: జనార్దన్ రెడ్డి (హైదరాబాద్), హెల్ప్ లైన్ నంబర్లు +917989449311 హెల్ప్‌లైన్ ఈ-మెయిల్ ఐడి: telangana@auctiontiger.net
- బిడ్స్ సమర్పించడానికి మరియు ఈ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు బిడ్ ఫారాలు, టెండర్ డాక్యుమెంటు, విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలను చదవవలసిందిగా బిడ్డర్లకు సలహా ఇవ్వడమైనది.
- బిడ్స్‌ని సంపూర్ణంగా నింపిన సంబంధిత వివరాలతో పాటు నిర్ణీత ఫార్మాట్(ల)లో ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలి. ఏదైనా ఇతర ఫార్మాట్‌లో సమర్పించిన బిడ్‌లను/అసంపూర్ణ బిడ్‌లను తిరస్కరించడం జరుగుతుంది.
- జతచేసిన విక్రయ నోటీసులో వివరించిన ప్రతి ఆస్తిపై పేర్కొన్న ధరావతు సొమ్మును (ఇఎండి) ఆన్‌లైన్‌లో బిడ్స్‌ని సమర్పించడానికి ముందు ఈ కింది అకౌంట్‌కి ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఈ కింది అకౌంట్‌కి క్రెడిట్ చేయాలి:-

| విశిష్టతలు | వివరాలు |
|---|---|
| బ్రాంక్ మరియు బ్రాంచి పేరు | యస్ బ్యాంక్ లిమిటెడ్, నుంగంబాక్కం బ్రాంచి |
| లబ్ధిధారుని పేరు | WBCAD CHE REPAYMENT |
| అకౌంట్ నంబరు | 000589900000267 |
| ఐఎఫ్ఎస్‌సి కోడ్ | YESB0000005 |

- ఎ.ఓ నిర్ణయించిన రిజర్వు ధర కంటే తక్కువ ధరకు ఆస్తి విక్రయించబడదు. రిజర్వు ధర కంటే తక్కువ ధర క్వోట్ చేస్తే తిరస్కరించబడుతుంది మరియు చెల్లించిన ఇఎండి జప్తు చేయబడుతుంది.
- విజయవంతమైన బిడ్డర్ కొనుగోలు మొత్తంలో 25% మొత్తాన్ని (అప్పటికే చెల్లించిన ధరావతు సొమ్ముతో సహా) ఈ-వేలం ప్రక్రియ ముగిసిన 48 గంటల లోపు చెల్లించాలి. కొనుగోలు ధర యొక్క మిగతా 75% మొత్తాన్ని విక్రయాన్ని బ్యాంకు ఖరారు చేసిన 15 రోజుల లోపు లేదా ఎ.ఓ తన విశేషాధికారం మేరకు రాతపూర్వకంగా అంగీకరించి పొడిగించిన గడువు లోపు చెల్లించాలి. ఇలా చెల్లించడంలో విఫలమైన పక్షంలో, కొనుగోలుదారు అప్పటికే చెల్లించిన/జమచేసిన మొత్తాన్ని బ్యాంకు జప్తుచేస్తుంది.
- బిడ్‌లో సఫలంకాని బిడ్డర్ యొక్క ధరావతు సొమ్ము (ఇఎండి) ఈ-వేలం ప్రక్రియ ముగిసిన తేదీ నుంచి 3 పని దినాల లోపు తిరిగివ్వబడుతుంది.
- విక్రయం బ్యాంకు ధృవీకరణకు లోబడి ఉంటుంది. బ్యాంకుకు బాకీ ఉన్న పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత/గ్యారంటారు కనుక ఈ-వేలం తేదీ మరియు సమయం లోపు చెల్లిస్తే, విక్రయం చేయబడదు.
- ఎ.ఓకి బాగా తెలిసిన మరియు సమాచారం మేరకు, పైన తెలియజేసిన ఆస్తిపై ఇతర రుణ భారాలు లేవు, కాకపోతే, ఈ విషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించవలసిందిగా టెండర్లు సమర్పించిన వారికి సలహా ఇవ్వడమైనది. పైన తెలియజేసిన తనఖాపెట్టిన ఆస్తికి సంబంధించినంత వరకు ప్రభుత్వానికి లేదా మరెవ్వరికైనా చెల్లించవలసిన ఏదైనా చార్జ్, లీన్, ఎన్‌కంబ్రెన్స్‌లు, ప్రాపర్టీ ట్యాక్స్ లేదా ఇతర బకాయిలకు ఎ.ఓని బాధ్యులుగా చేయకూడదు.
- ఏదైనా టెండర్‌ని/టెండర్‌లను (ఏదో ఒక ఆస్తిని) తిరస్కరించడానికి లేదా కారణాలు ఇవ్వకుండానే ఈ-వేలాన్ని రద్దుచేయడానికి కూడా ఎ.ఓకి హక్కు ఉంది.
- విక్రయ నిబంధనలను అనువర్తించిన మీదట, కొనుగోలుదారుని పేరుతో విక్రయ సర్టిఫికెట్‌ని ఎ.ఓ జారీచేస్తారు. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, కన్వేయన్స్, వ్యాట్, టిడిఎస్ తదితర వాటికి సంబంధించిన ఖర్చులన్నిటినీ కొనుగోలుదారు భరించవలెను.
- సర్ఫాసీ చట్టం/నిబంధనలు 2002లో పొందుపరిచిన షరతులకు మరియు పైన తెలియజేసిన షరతులకు విక్రయం లోబడి ఉంటుంది.

ఆస్తులను పరిశీలించడంతో సహా వేలంపై మరింత సమాచారం కోసం, ఆసక్తి గల టెండరర్‌లు శ్రీ హరిహర్ మొహంతీని +91-40-46730299లో లేదా శ్రీ సాయి వరుణ్ ఎస్. ని +91-9573087777ని బ్యాంకు కార్యాలయం 3వ అంతస్తు, మయాంక్ టవర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-82 చిరునామాలో సంప్రదించాలి లేదా మరిన్ని నియమ నిబంధనల కోసం https://sarfaesi.auctiontiger.net సందర్శించండి.

స్థలం: హైదరాబాద్
తేదీ: ఆగస్టు 26, 2019

సంతకం చేసినవారు/-
(అధీకృత అధికారి)
**యస్ బ్యాంక్ లిమిటెడ్**